# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.19.11.2024.

## గొలుసు దొంగతనం (స్నాచింగ్) కేసులో అధునాతన సాంకేతికత పరిజ్ఞాన సహాయంతో నిందితులు అరెస్ట్.

**నిందితులు వద్ద నుండి సుమారు 27.5 గ్రాముల బంగారు ఆభరణాలు, హీరో గ్లామర్ మోటార్ సైకిల్ (Rs. 5 లక్షల రూపాయలు) విలువైన చోరీ సొత్తు స్వాధీనం.**

ది.12.11.2024 తేదిన సభాపతి రోడ్, భవానిపురం కు చెందిన ఫిర్యాది భవానిపురం పోలీస్ స్టేషన్ కు వచ్చి ది.12.11.2024 తేదిన ఏకాదశి కార్తీకమాసం అవ్వడంతో RTC work shop road లోని ప్రసన్న కాళీ గుడికి వెళ్లాం అని ఉదయం సుమారు 06.20 గంటలకు ఇంటి నుండి నడుచుకుంటూ గుడికి వెళ్తున్నట్లు ఈ క్రమంలో స్వాతి సెంటర్ శ్రీలక్ష్మి టిఫిన్ బండి పక్కసందు లోనికి వచ్చేసరికి ఎవరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బండి పై వచ్చి పిర్యాది మెడలోని బంగారు నానుతాడు లాక్కొని పారిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై క్రైమ్.నెం.655/2024 U/S 304(2) BNS కేసుగా నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించినారు.

సదరు సంఘటనపై పోలీస్ కమీషనర్ శ్రీ రాజశేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ, శ్రీ కే.తిరుమలేశ్వర రెడ్డి గారు ఐపిఎస్, క్రైమ్స్ ఏడీసీపీ శ్రీ ఎం. రాజా రావు, పశ్చిమ జోన్ ఏ.డి.సి.పి. గుణ్ణం రామకృష్ణ గార్ల పర్య వేక్షణలో వెస్ట్ - ఏ.సి.పి. ఏ.దుర్గ రావు గారి అద్వర్యం లో, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ , ఎం. రామ్ కుమార్ మరియు భవానీపురం ఇన్స్పెక్టర్ కే.ఉమామహేశ్వర రావు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్నాచింగ్ దొంగతనాలు చేసే అనుమానితుల కదలికల పై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగినది.

ఈ క్రమంలో దర్యాప్తు బృందాలు అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికత పరిజ్ఞాన సహాయంతో నిందితుల కదలకపై నిఘా ఉంచి, దర్యాప్తు బృందాలకు రాబడిన సమాచారం మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ SI ఆనంద రావు మరియు వారి సిబ్బంది సహకారంతో ది.19.11.2024 ఉదయం 08.30 గంటకు, CVR fly over క్రింద రామరాజ్య నగర్ కట్టవెళ్ళే మార్గ సమీపంలోకి వెహికల్ చెకింగ్ చేస్తుండగా అటుగా బండి పై ఇద్దరు వ్యక్తులు పోలీసుల వారిని గమనించి బండి వెనుకకు తిప్పుకొని పారిపోవడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేయడం జరిగింది. విచారణలో నిందుతుడు అయిన సెడగం కుమార్, తండ్రి పేరు నాగేశ్వర రావు, హైదరాబాద్ ఇతడు పాత నేరస్తుడు, ఇతని పై ఎటిఎం కార్డ్స్ మార్పిడి చేసి వృద్ధులను చీటింగ్ చేసిన ఆరు కేసులు పెండింగ్ లో కలవు, అనేక మార్లు జైలు కు వెళ్లి వచ్చాడు, ఇతని జైలు స్నేహితుడైన యాలాంగి కృష్ణ బాబు, తండ్రి పేరు

వెంకటేశ్వర రావు అమలాపురం ఇతను కూడా బైక్ దొంగతమ్ కేసులలో అనేక మార్లు జైలు కు వెళ్లి వచ్చాడు. పై ఇరువురు ను అధునాతన సాంకేతికత పరిజ్ఞాన సహాయం తో గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుంచి గొలుసు దొంగతమ్ కేసులో చోరీ కాబడిన నానుతాడు ను ఈ రోజు అనగా ది.19.11.2024 తేదిన నానుతాడు అమ్మడానికి ఇద్దరు కలిసి మరల అదే బండి పై వచ్చిన సమయంలో అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేయడం జరిగింది. సదరు బండి అమలాపురం లో దొంగతనం చేసిన బండి గా గుర్తించడమైనది.

* * *